# మరణపు రైలులో ప్రయాణము



*Written by :*



మన ప్రభువైన యేసుక్రీస్తు సువార్త సందేశము

యొక్క స్పష్టమైన వివరణ

# మరణపు రైలులో ప్రయాణము

ఒక మరణ శిబిరమునకు గమ్యముగా గల రైలులో నీవు వున్నట్లుగా ఊహించుకో. రైలులో వున్నవారు అందరూ నీతోసహా తీర్పు తీర్చబడి శిక్ష కొరకు మరణ శిబిరమునకు తీసుకొనిపోబడుచున్నారు.

అప్పుడు రైలు గమ్యానికి కొద్ది అడుగుల దూరములో ఉంది. ఒక యౌవనస్థుడు రైలు మార్గముమీద కనిపిస్తున్నాడు. ఈ యౌవనస్థుడు ఎర్ర జెండా ఊపుతూ రైలును ఆపుతున్నాడు. రైలు అకస్మాత్తుగా ఆగిపోయింది.

రైలు అధికారులు ఆ మనుష్యుని వద్దకు దూసుకొని వచ్చి దృడముగా విచారణచేసి రైలులో వున్న వారందరికి బదులుగా అతడు చనిపోవుటకు కోరుచున్నాడని కనుగొనిరి.

‘‘శిక్షయొక్క ఆజ్ఞను నేను ఆపుచున్నాను’’ అని యౌవనస్థుడు ధైర్యముగా పలికెను. అధికారులు అసాధారణమైన అటువంటి కోరికను చూసి అమితముగా ఆశ్చర్యపడి, ఈ సంఘటనను ఆ తీర్పు శిక్ష విధించిన న్యాయాధిపతికి ఫిర్యాదు చేసిరి.

ఆ న్యాయాధిపతి, యౌవనస్థుని పరీక్షించుచూ, ప్రశ్నించుచూ రైలులో వున్న ప్రజలందరికి బదులుగా చనిపోవుటకు అనుమతించెను. ఈ మనుష్యుని చరిత్రను ఆ న్యాయాధిపతి ప్రజలకు తెలుపుచూ అతడు రైలులో వున్నవారందరివలె ఎన్నడునూ ఏ తప్పుచేయలేదని, మరియు తనంతట తానుగా వారికి విధించబడిన తీర్పును తనమీద వేసుకొనెను అని తెలియజేసెను.

## అపరాధులగు ప్రజలపట్ల ఆయన ప్రేమ విశదమగుచున్నది.

రైలులో వున్న ప్రజలు మరియు నీ సైతము ఆ వ్యక్తిని గమనించుచున్నారు. అతడు బాధించబడ్డాడు. దూషించబడి మరణమునకు అతి చేరువైన అందరి తరుపున మరణపు శిబిరము నొద్దకు శిక్షపొందుటకై నడిపించబడెను.

ఇటువంటి ఊహను గూర్చి ఒక నిమిషం నిజముగా ఆలోచిద్దాము. తీర్పు తీర్చబడిన వారి కొరకు తనంతట తానుగా ఒక వ్యక్తి ముందుకు వచ్చుట ఎంతో గమనించదగినది.

మరణ శిబిరములో ప్రానుకు వ్రేలాడుచున్న యౌవనస్థుడు వేదనతో సహాయము కొరకు బిగ్గరగా పిలిచి కేకలు వేయగా ఏ సహాయము అతనికి లభించలేదు. అతడు తన తుదిశ్వాసను విడిచెను. ఎందుకు? రైలులో వున్న వారందరూ క్షమించబడి జీవించడానికి న్యాయాధిపతి ఆ మనుష్యుని త్యాగపూర్వకమైన మరణము ద్వారా ప్రజలందరు విడుదల పొందుటకు ఆజ్ఞ ఇచ్చెను.

## వాస్తవం

నీవు రైలులో వున్న విషయమును ఎంతమాత్రము మరచిపోవద్దు. ఇది కేవలము కథకాదు. ఇది ఒక సాదృశ్యము. బైబిల్ స్పష్టముగా ఇలా చెబుతుంది.

“అందరూ పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను (ప్రమాణము) పొందలేక పోవుచున్నారు. (రోమా 3:23) పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23) పరలోక

అత్యున్నత న్యాయస్థానము ఇచ్చిన ఈ తీర్పు ప్రకారము ప్రతీ ఒక్కరూ పాపముచేత అపరాధులై నరకశిక్ష విధింపబడ్డారు. దేవుని నుండి నిరంతరము వేరుచేయబడ్డారు. దీనికి అతీతమైన వారు లేరు. దేవుని తీర్పులో మానవులంతా వున్నారు.

## మానవ ప్రయత్నాలు

దేవుని ముందు తనను తాను సరిగా కనపరచుటకు చేయు మానవ ప్రయత్నములన్నిటిని బైబిల్ ఖండిస్తుంది. "ఒక మనుష్యుడు ఇలా చెప్పవచ్చు. నేను మంచిగా ఉండుటకు ప్రయత్నించుచున్నాను" ఐతే బైబిల్ ఇలా చెప్పుచున్నది. "మేలు చేయువాడు లేడు, ఒక్కడైననూ లేడు" (రోమా 3:12) ఇది ఆ వ్యక్తిని ఎక్కడ ఉంచుతుంది? అయితే మరొక వ్యక్తి ఇలా వాధించవచ్చు. "నేను దేవుని ఆజ్ఞలను గైకొనుటకు ప్రయత్నించు చున్నాను". మరలా బైబిల్ సమాధానము చెబుతూ "ఎవడైననూ ధర్మశాస్త్రమంతయూ గైకొనియూ, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన యెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును". మనలో మన మాట, పరలోకములోనికి దేవుని అనుమతి పొందుటకు ఒకడు దేవుని ఆజ్ఞలు ఎన్ని గైకొనాలి! అన్నీ కదా! ఒక ఆజ్ఞలో చిన్న తప్పు జరిగినది అంటే మిగిలిన ఆజ్ఞలన్నీటిలో అనర్హత పొందడం కాదా? (యాకోబు 2:10) అన్నిటిలోనూ పరిపూర్ణులు ఎవరు? ఎవరు దినమంతయూ లేక వారము లేక సంవత్సరము అంతయూ తాము అంతా దేవుని ఆజ్ఞలయందు పొరపాటు చేయనివారు? అయితే సత్యమేమిటంటే నీతిమంతుడు లేడు, ఒక్కడునూ లేడు (రోమా 3:11) ఒకడు ఇంకనూ వాదించుచూ నేను నీతియుక్తమైన జీవితము జీవించుటకు ప్రయత్నించుచున్నాను అని చెప్పగలడు. మరలా బైబిల్ ఇలా చెప్పుచున్నది. "మేమందరమూ అపవిత్రులమైతిమి. మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డలవలెనాయెను" (యెషయా 64:6) నిజానికి ఇది ఎవరికీ మంచి

వార్తకాదు. దేవుని అంగీకారము పొందుటకు చేయు సమస్త మానవ ప్రయత్నములు రద్దుపర్చబడినవి. మనకు మిగిలియున్నది ఏమిటి? ఏమిలేవు? మరి దేవుని నుండి ఈ ఖండన యొక్క అర్థము ఏ మానవుడు పరలోకము చేరుకోడనా? ఎంతమాత్రమూ కానేకాదు. దీని ఏకైక అర్థము ఏమిటంటే ప్రతీ మానవ ప్రయత్నము వృధా. అయితే ఏకైక నిరీక్షణ, ఏకైక పరిష్కారం దేవుని కృప మాత్రమే!

## మానవాళి అసహాయస్థితిలో ఉన్నది.

సృష్టికర్తయైన ప్రభువగు దేవుడు పరిశుద్ధుడు ఆయన కేవలం నీతిమంతుడు; మరియు పరిపూర్ణ న్యాయముగల దేవుడు. ఆయన తన పరిశుద్ధతలో పాపముతోను, లేక పాపులతోనూ సహవాసము చేయలేడు. న్యాయముగల దేవునిగా పాపమును శిక్షింపకుండానూ ఉండలేడు. మరియు ఉండడు. మరియు పరిపూర్ణము కాని మానవుడు పరిపూర్ణమైన దేవునితో సంబంధము కలిగి యుండుటకు ఇంకే మార్గములేదు. మానవ ప్రయత్నము కేవలము అసాధ్యమే" (మత్తయ 19:26).

అందువలన మానవాళి తన సమస్త పోరాటములో దేవుని పరిశుద్ధతతో సరితూగ లేదు.

ఒకడు తాను మంచివాడని భావించును. అయితే దేవుడు ఇట్లు చెప్పుచున్నాడు. "మేలు చేయువాడు లేడు (రోమా 3:12) మరియొక వ్యక్తి తాను మంచి జీవితము జీవించుచున్నానని తలంచుచున్నాడు. దేవుడు ఈ విధముగా సమాధానము ఇచుచున్నాడు "నీతిమంతుడు లేడు" (రోమా 3:11) మరియొక వ్యక్తి దేవుని ధర్మశాస్త్రము గైకొనుట ద్వారా నీతిమంతుడనగుదునని తలంచెను దేవుడు జవాబు ఇట్లు చెప్పుచున్నాడు "ధర్మశాస్త్రక్రియల

మూలమున నీతిమంతుడుగా తీర్చబడడు" (గలతీ 2:16) నిజానికి అందరిపై ఉంచబడిన దేవుని తీర్పు నుండి తప్పించుకొనుటకు మానవుడు తన ఎంపికలో నుండి బయటకు రావాలి (రోమా 3:23)

ఆయన తీర్పులోనుండి తప్పించుకొనలేము. అందరూ న్యాయపు తీర్పుపొంది నిత్యనరకమునకు పోవుదుము. ఈ విధి నుండి తప్పించుకొనుటకు ఒకడు ఎంతగా తనకు తాను ప్రయత్నించినా అది అసాధ్యము. దీని అర్థము దేవుని తీర్పును తప్పించుకొనుట నిరీక్షణ లేనిదా? ఎంత మాత్రమూ కాదు. దేవునికి తప్పించుటకు ఒకే ఒక ప్రణాళిక కలదు. అదే కృపాప్రణాళిక. ఆ ప్రణాళికను వెంబడించి విడుదల పొందు. లేదా దీనిని తిరస్కరించి దేవుని నిత్యమైన ఉగ్రతను ఎదుర్కో (యోహాను 3:36).

## శుభవార్త

దేవుని తీర్పునుండి తప్పించుకొనుటకు తమ సొంత ప్రయత్నములు మానవుల చేయుచుండగా వారిని రక్షించుటకు వచ్చినది ఎవరనగా నరుడైన యేసుక్రీస్తు. దేవుని ఏకైక కుమారుడు. అతడు మానవుల మరణ శిక్షను తనపై వేసుకొనుటకు అర్హత గల నిర్దోషమైన కుమారునిగా తన్నుతాను సమర్పించుకొనెను. ఇటువంటి ఏకైక మనుష్యుడు అయినటువంటి యేసుక్రీస్తు గురించి అపొస్తలుడైన యోహాను ఇట్లు పలికెను. "ఇదిగో లోక పాపమును మోసుకొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" (యెహాను 1:29).

మన పాపముల శిక్ష అతడు పొందెను. అపొస్తలుడైన పేతురు వివరిస్తూ "ఆయన (యేసుక్రీస్తు) తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసుకొనెను (1పేతరు 2:24) పౌలు దృఢీకరించుచూ "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను

వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకనూ పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయేను" (రోమా 5:8) పాపము యొక్క వెల అందరి నిమిత్తము ఒకేసారి సంపూర్ణముగా చెల్లించబడెను (హెబ్రీ 9:12)

## ఈ శుభవార్త ఎంత మంచిది

మరణపు వెల సంపూర్ణముగా చెల్లింపబడెను. పరిశుద్ధమైన దేవునికిని మరియు నీతిలేని మానవుని మధ్యగల అడ్డంకి తొలగించెను. "పాపము మానవునికి దేవునికి మధ్య హద్దులు ఏర్పరచెను" (యెషయా 59:21) యేసుక్రీస్తు సిలువపై చెల్లించిన ప్రత్యామ్నాయ మరణము ఈ అడ్డును తొలగించింది. ధర్మశాస్త్రమును గైకొను సామర్థ్యము లేక పోవుట వలన మానవునిపై ఉంచబడిన శాపము ఈ ప్రత్యామ్మాయ మరణము వలన తీసివేయబడెను.

క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను. ఇందును గూర్చి మ్రానుమీద వ్రేలాడిన ప్రతీవాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది (గలతీ 3:14).

మానవ ప్రమేయము లేకుండా యేసుక్రీస్తు ఒక్కడే దేవునితో సమాధానము చేసెను. దేవుని ఆజ్ఞలను గైకొనుటలో మానవుని వైఫల్యసమస్య అనేది అతిపెద్ద మరియు అసాధ్యమైన గోడ. మరియు మానవుని అతి విస్తారమైన ప్రయత్నములు అన్నియు యేసుక్రీస్తు సిలువ వద్ద పరిష్కరించబడెను.

దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మనకు విరోధముగా నుండిన పత్రములను మేకులతో సిలువకు కొట్టి మనకు అడ్డము లేకుండా ఎత్తివేసి (కొలస్సీ 2:15) "ఆయన (యేసుక్రీస్తు)

మన సమాధానమై యుండి మీకునూ మాకునూ ఉండిన ద్వేషమును అనగా విధి రూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి మన ఉభయులను ఏకముచేసెను" (ఎఫెసీ 2:14) మనమింకను పాపులమై (దేవుని విరోధులు) యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8).

## జ్ఞాపకము ఉంచుకొనవలసిన ద్వారము

మరణ శిభిరమువైపు పరుగిడుతున్న రైలు సాదృశ్యమును జ్ఞాపకము తెచ్చుకో. నిర్దోషియైన మనుష్యుడు తన జీవితమును సమర్పణ చేసిన తరువాత న్యాయాధిపతి విధించిన షరతు ఏదనగా రైలును విడిచి పెట్టాలని ఆశించేవారు ఏర్పాటు చేయబడిన ద్వారము గుండా వెళ్ళాలి. వారి బదులుగా చనిపోయిన నిర్దోషమైన మనుష్యుని మరణమును ఈ ద్వారము గౌరవిస్తుంది. ఇటువంటి జ్ఞాపకము ఉంచుకొనవలసిన ద్వారము తీర్పు విధించబడినవారైన మన మనసులో ఏమి జరుగుచున్నదో ఆలోచింపచేస్తుంది. ఎందుకనగా న్యాయాధిపతి ఆజ్ఞకు విధేయులైన వారే ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించు ద్వారములో ప్రవేశించెదరు.

ఈ సాదృశ్యములో పరలోక న్యాయస్థానమునుండి దేవుడు ఆజ్ఞను విడుదల చేశారు. ఆయన పరిపూర్ణ న్యాయమునకు అంగీకృతమైన షరతు ఏకైక ద్వారము గుండా ప్రవేశించుటయే. ఈ ద్వారము విషయములో రాజీలేదు. దేవుని వాగ్దానములో రెండు మార్గములులేవు. రైలులో ఉన్న వారు ఒక ద్వారముగుండానే వెళ్ళాలి. ఎవరైనా పరలోకము వెళ్ళాలని ఆశిస్తే వారు దేవుని ఏర్పాటు చేసిన ద్వారము గుండానే పోవాలి.

## పరలోకమునకు ప్రవేశము

దేవుని ఆజ్ఞ గురించి యేసుప్రభువు ఇలా చెప్పెను. “నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను. నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు (పరలోకము) రాడు. (యోహాను 14:6) లూకా ఇట్లు చెప్పెను. ”మరి ఎవని వలనను రక్షణ కలుగదు. ఈ నామము వలనే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము” (అపో 4:12).

నొక్కి వాక్కాణించి చెప్పేదేమిటంటే యేసుక్రీస్తుకు వేరుగా ఏ మానవుడు రక్షింపబడడు. లేక పరలోకము చేరడు. యేసుక్రీస్తుతో నేనే మార్గమును తానంతట తాను చెప్పెను. దేవుడు అన్న దానిని అయన చెప్పెను. ఆయనను వెంబడించి ఈ ద్వారములో ప్రవేశించటం లేక మరియొక ద్వారము కనుగొని పరలోకమునుండి నిరంతరము వేరు చేయబడుట.

## రక్షింపబడుటఎట్లు ?

పరలోకమునకు ఒకే మార్గము గలదు. అది యేసుక్రీస్తు ద్వారానే. యేసుక్రీస్తు ఇట్లు చేప్పెను. “నేనే ద్వారమును; నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై, లోపలికి పోవుచు బయటికి వచ్చుచు మేత మేయుచునుండును.” (యెహాను 10:9) ఎవడైననూ తాను చూడని ద్వారములో ఎట్లు ప్రవేశించును? యేసుక్రీస్తు ద్వారమైయున్నాడు. ప్రవేశించుటకు ఒకేఒక మార్గము కలదు. అది యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట. ఒక ద్వారము, ఒక ప్రవేశము, క్రీస్తునందు ఏకైక విశ్వాసము మాత్రమే. ఎంత విశ్వాసము ? చాలా స్వల్పము ”ఆవగింజంత” (మత్తయి 17:20).

**విశ్వాసము యొక్క వివరణ :** పాత నిబంధనలో ఇశ్రాయేలు ప్రజలు దేవునికి అవిధేయులైరి. దేవుడు తన న్యాయమును బట్టి శాపకరమైన సర్పములను ప్రజల మధ్యకు పంపెను. (సంఖ్యా 21:6) ఆ సర్పములు అనేక మంది ప్రజలను కాటువేసి చంపెను. శ్రమపడుచున్న ఇశ్రాయేలీయుల నుండి సర్పములను దేవుడు తొలగించవచ్చు. కాని అయన అట్లు చేయలేదు. అయితే దేవుడు మరి ఏమిచేసెను ? అయన తన సాటిలేని కృపతో మోషేతో ఇట్లు చెప్పెను. "నీవు తాపకరమైన సర్పమువంటి ప్రతిమను స్థంభము మీద పెట్టుము. అప్పుడు కరవబడిన ప్రతివాడు దానివైపు చూచి బ్రతుకునని మోషేకు చెప్పెను" (సంఖ్యా 21:8) దేవుడు తనకు ఆజ్ఞాపించినట్లుగా మోషే చేసెను. నీవు గమనించినట్లయితే

మోషే దేవుని ఆజ్ఞను ఉన్నది ఉన్నట్టగా పాటించెను. ఇప్పుడు ఇశ్రాయేలీయులు మోషే ద్వారా దేవుని ఆజ్ఞను ఉన్నది ఉన్నట్లుగా పాటించుటకు వంతు వచ్చెను. వారికి ఎంపికకు అవకాశము ఉన్నది. దేవుడు చెప్పినది చేయుటకు, లేక మరణించుటకై కరవబడుటకు. నిజానికి కరపబడిన ప్రతివాడు దేవుని కృపను లేక ఆయన జ్ఞానమును దేవుని ఆజ్ఞలో ఉన్న సులువును ప్రశ్నించలేదు. మరియు వ్యతిరేకముగా ఆరోపించలేదు. కాని మోషే చేసిన సర్పమును చూచి బ్రతికిరి (సంఖ్యా 21:9)

ఇశ్రాయేలీయుల పట్ల దేవుని కృప ఎంత ఆశ్చర్యమైనది. ఎంత గొప్పది. ఎంత సులభమైనది. ఎంత సులువైనదంటే ముసలివారు యవ్వనులు కూడా కేవలము ఎత్తబడిన సర్పమును చూచి బ్రతికిరి. ఆయన కృపాసహితమైన ఆజ్ఞకు ఏ విధమైనది చేర్చబడియుండ లేదు. దేవునికి వాగ్ధానములు అవసరములేదు. వాడబడుట

అవసరములేదు. సమూహముగా సమర్పణ లేక పునఃసమర్పణ మాత్రమే అవపరములేదు. కేవలం బాప్తీస్మము మాత్రమే అవసరములేదు. దశమ భాగము ఒక్కటే అంతకంటే అవసరములేదు. ఇది ప్రేమగల దేవుని న్యాయస్థానములో నుండి వచ్చిన ఎంతో కృపగలిగిన పరిష్కారము కదా! కొన్ని వేల సం॥ల క్రితమే మోషేకు ఆజ్ఞఇచ్చిన ఆ దేవుడే మానవుని నిస్సహాయ స్థితికి మరియొక సులువైన పరిష్కారము యేసుక్రీస్తు ద్వారా ఇచ్చెను.

## దేవుని కుమారుడు పైకెత్తబడుట

"అరణ్యములో మోషే సర్పమును ఎలాగు ఎత్తైనో అలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక అయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్య కుమారుడు ఎత్తబడవలెను" (యోహాను 3:14,15) యేసుక్రీస్తు సిలువ వేయబడినప్పుడు ఆయన సిలువపైకి ఎత్తబడెను. మోషే పైకిఎత్తిన సర్పమును ఇశ్రాయేలీయులు చూచినట్లు నీవును సిలువను చూచి యేసుక్రీస్తు నందు విశ్వాసము వలన దేవుని ద్వారా ధైర్యముపొంది నిత్యజీవము పొందుచున్నావు. అరణ్యములో సర్పమును చూడవలెను. చూచుట వలన నాకు లాభము ఏమిటి. సిలువ వద్ద కేవలయు విశ్వాసము ఉంచవలెను విశ్వాసము ఉంచుట వలన లాభము ఏమిటి? ఏమీ లేదు నీవు బ్రతుకగలవు. గొప్పతనము యేసుక్రీస్తుకే చెందుతుంది. అరణ్యములో అప్పుడు దేవుని విమోచన అవకాశము ఎంత సులువైనది, ఇప్పుడు దేవుని రక్షణ అవకాశము అంతే సులువైనది. దేవుడు రక్షణ విషయాలను సులవుగా చేస్తే సాతాను, అతని అనుచరులు దేవుని రక్షణ కృపావకాశమును కష్టతరము చేస్తారు. రక్షణ సులులైన విషయం. "ఆయనయందు విశ్వాపముంచు మరియు విశ్వాసముంచుతూ ఉండు " కాదు. "విశ్వాసముంచు

మరియు యేసు క్రీస్తును నీ ప్రభువుగా చేసుకో" కాదు, ఆయన ఇదివరకే ప్రభువు.

విశ్వాసమునకు ఒప్పందములు చేర్చవలసిన పనిలేదు. దేవుని రక్షణ ఆజ్ఞ స్పష్టముగా చెప్పబడినది. కుమారునియందు విశ్వాసముంచు వాడే నిత్యజీవముగలవాడు. కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు. కాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతీవాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16) "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లు ఇవి వ్రాయబడెను". (యోహాను 20:31).

## దేవుని యొక్క నమ్మకత్వము

దేవుడు అబద్ధమాడుట సాధ్యపడునా, ? ఎంతమాత్రము సాధ్యపడదు. "దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాదు" (సంఖ్యా 23:19) "విశ్వాస ముంచువాడు నిత్యజీవము గలవాడు" అని ఆయన చెప్పెను (ఆయన అది చేసెను) (యోహాను 3:36) అదే ఆయన చెప్పెను. ఆయన (యేసు క్రీస్తు) యందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక (ఆయన అట్లు చేసెను) (యోహాను 3:16) దీని అర్ధము క్రీస్తునందు విశ్వాసముంచు వ్యక్తి నరకములోకి ఏ మాత్రముపోడు. ఇది చాలా తేలికైనది. మరొక విధముగా చెప్పాలంటే దేవుడు ఈ విధముగా చెప్పినట్లుగా అనగా "యేసుక్రీస్తు నందు విశ్వాసముంచువాడు ఆయనను ప్రభువుగా చేసుకొని, బాప్తీస్మము పొంది ఆయనకు విధేయుడైనట్లయితే

నశింపడు'' నిత్యజీవము కొరకు నిరంతర నిరీక్షణా పథంలో మిగిలినవన్నియూ ఈ విషయములన్నీ చేయవచ్చును. ఇంత వివరణ ఎందుకనగా ఆయన కేవలం అటువంటి విషయములు మాత్రమే చెప్పలేదు. ఆయన వాక్యములో ఒక విషయము స్పష్టముగా కనబడుచున్నది.

ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవునూ నీ ఇంటివారునూ రక్షణ పొందుదురు. (అపో. 16:3).

## వ్యక్తిగతమైన గొప్ప నిర్ణయము

ఈ క్షణములోనే నీ జీవితమును నిరంతరము మార్చగల గొప్ప నిర్ణయమును తీసుకొనవచ్చు. ఎలా? తండ్రియైన దేవునికి ఇప్పుడే సిలువలో పైకి ఎత్తబడి నీ బదులు చనిపోయిన ఆయన కుమారుని నమ్ముచున్నానని వినబడేలా కాని, వినబడునట్లుగాని ఆయనకు చెప్పాలి. క్రీస్తునందు నీవు పూర్ణ విశ్వాసమును ఉంచిన క్షణమందే నీవు దేవుని వాక్యమునకు విధేయుడవగుచున్నావు. ఆ క్షణములోనే రక్షణ అనే అద్భుతము నీయందు ప్రారంభమగుచున్నది. ఒకని జీవితములో ఇది ఎంత గొప్ప క్షణం! దేవుని కృపచేత నిరంతరము ఒక జీవితము అద్భుతముగా విమోచింప బడుతుంది.

మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు (ఎఫెస్సీ 2:8).

ఈ అద్భుతము ఏమిటి? మనబలహీన విశ్వాసము మరియు అనీతిమంతత్వము బదులు దేవుడు తన స్వొంత సంపూర్ణ నీతిని ఇచ్చెను (రోమా 3:22) ఇదే తీర్పునకు ఆధారము. ఇతర విషయములతో పాటు తన నిత్యజీవము నీకు ఇచ్చును (యోహాను 3:36) అదే క్షణములో నీవు దేవుని నీతిని సంతరించుకొనుచున్నావు. నీవు ఆయన జీవమును

కూడా కలిగియున్నావు. నీ జీవితములో మొదటిసారిగా దేవుని నుండి నీవు పొందే కృపా బహుమానములు నిన్ను పరలోకములో నిరంతరము దేవునితో జీవించుటకు అర్హునిగా చేస్తాయి. వీటిలో ఏ విషయమైననూ పొందుటకు నీవు ఏమి చేస్తావు? ఏమి చేయలేవు. అందువలన దేవుని కృపకు మించి రక్షింపబడడానికి నీవు పనిచేసి లేక కోరి లేక సంపాదించుకోలేవని విరముగా చెప్పవచ్చు. దానిని ఇలా కూడా చెప్పవచ్చు. దేవుడు చేసిన దానికి మించి మనము ఏమి చేయలేము. దేవుని పని అంతిమమైనది మరియు మార్చలేనిది (రోమా 11:29).

ఇది శుభవార్త. అవకాశము నీ ముందుకు వచ్చినది. నిర్ణయము నీదే. రక్షణ క్రీస్తునందు విశ్వాసముద్వారా మాత్రమే మరియు యేసుక్రీస్తునందే. శిక్షను తప్పించుకొనుటకు దేవుని యొక్క ఏకైక పరిష్కారము. ఆయన ఇచ్చు కృపా అవకాశమును అంగీకరించి రూపాంతరము చెందు లేదా ఆయన ఏకైక కృపా అవకాశమును తిరస్కరించి నిత్య నాశనపు పరిస్థితులను ఎదుర్కొనుము.

దేవుని తీర్పు నిలుచును; ''కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు. కుమారునికి విధేయులు (విశ్వసించుమని ఆజ్ఞ) కానివాడు జీవము చూడడు. కాని దేవుని ఉగ్రతవాని మీద నిలుచును (యోహాను 3:36) ఎంపిక నీది మాత్రమే.

అందువలన పరలోకమందున్న తండ్రీ మీ కృపగలిగిన, బహుమానమైన సిలువపై సమర్పించబడిన మీ కుమారుని కొరకు వందనములు. ప్రతి ఒక్కరికీ సులువుగానూ, అందుబాటుగానూ, రక్షణను దయచేసినందుకు వందనములు. ఈ సువార్త వర్తమానము చదివిన వారి జీవితములో గొప్ప నిర్ణయము తీసుకొనలేని వారికొరకు

ప్రార్థన చేయుచున్నాము. వారు సరిగా సంపూర్ణముగా అర్థము చేసుకొని, మీ నిత్యమైన రక్షణ అవకాశమును అంగీకరించుట లేక తిరస్కరించుట అనునది అర్థము చేసుకొనగల స్థితికి నడిపించమని ప్రార్థన చేయుచున్నాము. దయతో తండ్రీ, క్రీస్తును వ్యక్తిగతముగా నమ్మని వారిలో జిజ్ఞాసనురేపి ఈ సందేశమును వారిలో జీవించునట్లు చేయుము క్రీస్తు నామమున ఆమెన్.

విశ్వసించిన వారికి యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందునూ, జ్ఞానమునందునూ అభివృద్ధి చెందుడి. (2 పేతుడు 3:18).

నిర్మలమైన వాక్యమను పాలను ఆపేక్షించుడి (1పేతురు 2:2) ఈ కరపత్రము మరియు ఇతర ప్రాథమిక పుస్తకములు నీ ఆత్మీయ జీవితమునకు సహకారముగా ఉండునని తలంచి పొందవలెనని ఆశించిన యెడల మాకు వ్రాయండి.

అడ్రస్

**డా॥బి.వి.యన్.రావు & పాస్టర్ శ్రీమతి శోభారావు**

**ప్రొగ్రెసివ్ ఫెయిత్ మినిస్ట్రీస్**

## ఆర్థిక విధానము

"ఉచితముగా పొందితిరి, ఉచితముగా ఇయ్యుడి" (మత్తయి 10:8). దేవుడు తన అమితమైన కృపలో బైబిల్ సిద్ధాంతమును అనుగ్రహించుచున్నాడు. మరియు కృప యొక్క అడుగుజాడలలో మనము నడవాలని ఆశిస్తాము. అందువలన ఈ పరిచర్యనుండి వచ్చు ఏ పత్రికకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన పనిలేదు. ఎవరికైననూ ఈ పత్రికలు కావలెనని కోరిన యెడల ఉచితముగా సరఫరా చేయగలము.

ఈ పరిచర్య స్వచ్ఛంద విరాళములపై పనిచేయు చున్నది. ప్రచురణకు వెలలేదు. అందువలన ప్రచురణ వెల జాబితా ఉండదు. ధనము కోరబడుటలేదు. దేవుని వాక్యము కొరకైన కృతజ్ఞత ఒక విశ్వాసిని కదిలించి ఇచ్చినట్లు చేసిన యెడల ఆ వ్యక్తికి ఈ బైబిల్ సిద్ధాంతము వ్యాప్తి చేయుట కొరకు కానుక ఇచ్చు ఆధిక్యతగా భావించబడును.

## ప్రార్థనా విన్నపము

### విశ్వాసుల కొరకు మాత్రమే

**"ప్రార్థనయందు నిలకడగా ఉండి కృతజ్ఞత గలవారై దాని యందు మెలకువ కలిగి యుండుడి" (కొలస్సీ 4:2).**

**"నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలము గలదై యుండును" (యాకోబు 5:16).**

**క్రీస్తు మర్మము (సంఘకాల సిద్ధాంతము) గూర్చి నేను బోధింపవలసిన విధముగానే ఆ మర్మమును వెల్లడి పరచునట్లు వాక్యము చెప్పుటకు అనుకూలమైన సమయము దేవుడు దయచేయవలెనని మా కొరకు ప్రార్థించుడి. అటులనే (పాస్టర్ మోజెస్ మరియు గ్రేస్ ఇవాంజలికల్ మినిస్ట్రీస్ వారి పరిచర్య కొరకు ప్రార్థించండి (కొలస్సీ 4:3,4).**




**Rev. Dr. B.V.S.N. Rao & Pastor Mrs. Sobha Rao**

**PROGRESSIVE FAITH MINISTRIES**

*#12, Bank Nagar, Guntupalli*
*Vijayawada - 521 241. Andhra Pradesh*

# మరణపు రైలులో ప్రయాణం



*Written by :*

**MOSES C. ONWUBLKO**